
# సూర్య

నేటి దినపత్రిక


www.suryaa.com

17 వ వసంతంలోకి

సోమవారం 11 డిసెంబర్ 2023

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

# ప్రజల వెంటే కాంగ్రెస్ సర్కార్...

- ప్రతి పేద కుటుంబానికి 10 లక్షల ఆరోగ్యశ్రీ వర్తింపు
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- రెండు రోజుల్లో రెండు గ్యారెంటీలను అమలు చేసిన ప్రభుత్వం.

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ







సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ;. నియోజకవర్గస్థాయిలోరాజీవ్ ఆరోగ్యశ్రీ చేయూత, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం(మహాలక్ష్మి) పథకాలను ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ,ఆయా శాసనసభ్యులుప్రభుత్వం చేసిన ఆరు వాగ్దానాలలో (గ్యారంటీలలో) రెండింటినీ రెండు రోజుల్లోనే ప్రభుత్వం అమలు చేస్తుందని, ఇది ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి. దామోదర్ రాజనర్సింహ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, మహిళలకు ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తూ అందుబాటులో తెచ్చిన మహాలక్ష్మి పథకాలను నియోజకవర్గ స్థాయిలో ఆందోల్ నియోజకవర్గంలో జోగిపేట బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి ఆదివారం లాంచనంగా ప్రారంభించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కు సంబంధించి బస్సులను జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ సమాజానికి, తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే వంద రోజుల్లో ఆరు గ్యారంటీ లు అమలు చేస్తామని చెప్పిన మేరకు ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు హామీలను అమలు చేస్తున్నామన్నారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో రాజీవ్ ఆరోగ్యశ్రీని మొదలుపెట్టామని, అదే ఆరోగ్యశ్రీ తో ప్రతి పేద కుటుంబానికి 10 లక్షల రూపాయల వరకు కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్యాన్ని అందజేస్తామన్నారు. ఐదు లక్షల రూపాయల పరిమితినీ పది లక్షల రూపాయలకు పెంచినట్లు తెలిపారు. ఏ పేదవాడు ఆరోగ్యానికి సంబంధించి అప్పుల పాలు కావద్దని, కాంగ్రెస్ సర్కారు ప్రజల వెంట ఉందని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతుందన్నారు. తెలంగాణ మహిళా బిడ్డలు ఏ పుణ్యక్షేత్రమైన, మారుమూల ప్రాంతమైన, పర్యాటక ప్రాంతమైన వెళ్లేలా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాన్ని మొదలుపెట్టామన్నారు. ఇది కాంగ్రెస్ రెండవ వాగ్దానమని పేర్కొన్నారు. ప్రభుత్వం అన్నివేళలా ఆడబిడ్డలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శరత్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి జడ్పీ సీఈఓ ఎల్లయ్య, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గాయత్రీ దేవి, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు. పటాన్ చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు కార్యక్రమాన్ని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం (మహాలక్ష్మి) కార్యక్రమాన్ని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు.

వివరాలు 5లో

# ఏమైంది ? పరువు పోగొట్టుకున్న కమ్యూనిస్టులు..!

- పరిశ్రమల్లో బలమైన సంఘాలు..!
- ప్రజాక్షేత్రంలో ఓట్లు కరువు..!
- కార్మికులకు సేవలందజేయడంలో ముందుంటారు..!
- నాయకుడిని గెలిపించుకోవడంలో నవ్వుల పాలు..!



పటాన్ చెరు రూరల్ మేజర్ న్యూస్ ; ఉద్యమాలకు పురిటిగడ్డ ఆ పార్టీ..!ఒక ఉద్యమం ప్రారంభించారంటే విజయతీరాలకు చేరేవరకు విశ్రమించని నాయకత్వం ఆ పార్టీ సొంతం..!ప్రలోభాలను దరిచేరనీయకుండా పార్టీ సిద్ధాంతాలను తూచా తప్పకుండా పాటించడంలో మొక్కవోని దీక్షా సాధకులు కలిగిన కార్యకర్తలు (కార్మికులు) కలిగిన ఏకైక పార్టీ సి.పి.ఎం..!పోరాటపటిమను అలవర్చుకున్న కమ్యూనిస్టులు హక్కులను పోరాడి సాధించుకోవడంలో వారికి వారే సాటి..!మరి ఇంత బలమైన,ఘనమైన చరిత్ర కలిగిన కమ్యూనిస్టులు కొన్ని ప్రాంతాల్లో 60 నుంచి 70 శాతం ఓటు బ్యాంకు కలిగి ఉన్నారు..!మరి ప్రజా క్షేత్రంలో తమ నాయకుడిని గెలిపించుకోవడంలో ఎందుకు ఆసక్తి చూపడం లేదో అర్థం కాని ప్రశ్న..? నియోజకవర్గంలో సుమారు 65 శాతం ఓటు బ్యాంకు కలిగి ఉన్నా తమ పార్టీ అభ్యర్థికి కనీసం ధారావత్తు దక్కకపోవడం విస్మయానికి గురి చేస్తుంది..!ఈ మధ్య జరిగిన పటాన్ చెరు నియోజకవర్గ శాసనసభ సాధారణ ఎన్నికల్లో కార్మిక ఓటర్ల తీరుపై సూర్యప్రత్యేక కథనం..!

వివరాలు 5లో

## మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలో ఆదివారం కాంగ్రెస్ ఎన్నికల హామీ ఆరు గ్యారెంటీలలో రెండిటిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ చౌక్ ఆర్టీసీ బస్టాండ్ లో మహిళలకు ఉచిత ప్రయాణం మహాలక్ష్మి పథకంలో భాగమైన ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని జెండా ఊపి ప్రారంభించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మల్లేశయ్య ఆర్టీసీ సిబ్బంది తాలూకా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శంకర్ ప్రయాణికులు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో వీరశైవుల వనభోజనాలు



కాప్రా, మేజర్‌న్యూస్ : సామూహిక కార్యక్రమాల వల్ల మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందజేయడమే కాకుండా, మనలో ఐక్యతను పెంపొందించవచ్చని మఠం మహంతయ్య స్వామి అన్నారు. ఆదివారం కుషాయిగూడ వాసవి కన్యకా పరమేశ్వరి శివాలయంలో వీరశైవుల కార్తీక మాస వనభోజన సమారాధన భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా మీర్పేట్ హెచ్ బి కాలనీ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ తోపాటు మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, గుండారవు శ్రీనివాస్ రెడ్డి, గోల్లూరి అంజయ్య, కాసం మైపాల్ రెడ్డి, బండారి నీలం రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆగమ సలహా మండలి సభ్యులు (వీరశైవ ఆగమము)మఠం మాంతయ్య స్వామి వారి ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది. శివాభిషేకం, అతిధి సత్కారం, ప్రవచనం, వనభోజన కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజ అధ్యక్షుడు బండే గౌడ, సమాజ సభ్యులు బాల్రాజ్, యావపురం విశ్వనాథం, గంగా ఈశ్వరయ్య, జ్ఞానేశ్వర్, రవి, సిద్దేశ్వర్ భీమ్ శంకర్, శంభు లింగం, కత్తి శివానంద్, మాన్కరి శివ, మఠం శివా, తదితరులు పాల్గొన్నారు.

# సోనియమ్మతోనే తెలంగాణ అభివృద్ధి : అజయ్ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, తెలంగాణ ఇచ్చిన మహనీయులు సోనియా గాంధీ.. ఆమెతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని ఎన్ఎస్ యుఐ నేషనల్ కోఆర్డినేటర్ అజయ్ కుమార్ అన్నారు. సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ రిక్షా పుల్లర్స్ కాలనీ ఎన్ఎస్ యు ఐ డివిజన్ ప్రెసిడెంట్ బి .దుర్గ ప్రసాద్ అధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకలకు నేషనల్ కో ఆర్డినేటర్ అజయ్ హాజరై కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాల్లో భాగంగా సోనియాగాంధీ జన్మించిన సందర్భంగా ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభించడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎన్ఎస్ యు ఐ అధ్యక్షుడు సామ్, వైస్ - ప్రెసిడెంట్ దుర్గ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ నితిన్ , వికాస, కళ్యాణ్, రాజు పటేల్, హరీష్ తదితరులు పాల్గొన్నారు



# ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ప్రతి కాలనీ, బస్తీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కూకట్ పల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మాధవరావు కృష్ణారావు అన్నారు. ఫతేనగర్ డివిజన్లోని భవాని నగర్లో స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తో కలిసి సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఉండడం వల్ల ప్రజలందరికీ రక్షణ మార్గమని అన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో మూసాపేట డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, తూము జగదీష్, తలారి రాము తదితరులు పాల్గొన్నారు

# విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం హైదరాబాద్ : త్రిమూర్తుల



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : గౌరీశంకర్ అధ్యక్షతన బొజ్జా జయసేన మెమోరియల్ హాలు నందు జ రిగింది. ఈ సభలో సనాతన సాహితి, కవిసింహ పోకూరి కాశీపతి సాహిత్య పీఠంల ఆధ్వర్యంలో రెండు విశిష్ట గ్రంథాల ఆవిష్కరణ వేడుక జరిగిందిమొదటిది విశ్వకర్మ విశిష్ట గ్రంథం.. నాగరఖండం; రెండవది..శ్రీ సిద్ధాంతవు ప్రభాకరాచార్యులుగారు వ్రాసిన శతక సాహిత్యంలో మణిపూస ..కాళికాంబా సప్తశతి. రెండు గ్రంథాలను మహామహోపాధ్యాయ పెదపాటి నాగేశ్వరరావుగారు, ఆచార్య వులికొండ సుబ్బాచారి ఆవిష్కరించారు. మదురై కామరాజ్ యూనివర్సిటీకి యం.ఫిల్. పట్టం కోసం శ్రీ సిద్ధాంత ప్రభాకరాచారి సమర్పించిన పరిశోధన పత్రం వీరబ్రహ్మేంద్రస్వామి విరచిత కాళికాంబ సప్తశతి గూర్చిన గ్రంథం శతక సాహిత్యంలో మణిపూస కాళికాంబ సప్తశతి మూడవ ప్రచురణ.. గ్రంథాలు ఆవిష్కరించారుఈ సమావేశంలో విశ్వకర్మను గురించి, విశ్వబ్రాహ్మ ఋల కర్తవ్యాలను వివరిస్తున్న ప్రాచీన గ్రంథం.. నాగర ఖండం గురించి సభాధ్యక్షత వహించిన గౌరీ శంకర్ విశిష్ట అతిథులు డా.పెదపాటి నాగేశ్వరరావు, ముంజంపల్లి వీరబ్రహ్మేంద్రచార్య, నూతలపాటి వెంకటరత్నశర్మ, డా.కొల్లోజు కనకాచార్య, ఎట్టోజు లక్ష్మణాచార్య, ఆచార్య సుబ్బాచారిగారలు ప్రసంగించారు. కాళికాంబ సప్తశతి పద్య గ్రంథం గురించి, తన పరిశోధన గురించి శ్రీ సిద్ధాంత ప్రభాకర చారిగారు విపులంగా వివరించారు. సభలో శ్రీ చోడా సాంబశివరావుగారు వితరణ చేస్తున్న విశ్వకర్మ, 2024..నూతన సంవత్సర పంచాంగ కాలెండర్ కూడా ఆవిష్కరణ జరిగింది. సభలో డాక్టర్ పి.శంకర్రావు , పడకండ్ల వెంకటాచార్యులు, గోనుగుంట వీపూరయా చార్యులు, చోడా సాంబశివరావు, కొక్కొండ శంకరయ్య, గోపీనాథ్ ఆచార్య, వై. స్వరూప సాగర్, ఆర్ శివశంకరాచార్యగారు, కపిలవాయి అశోక్ బాబు, క్షీర సాగర్, వి.విద్యాసాగర్, పెంటా శ్రీనివాస్ దంపతులు తది తరులు పాల్గొన్నారు.అక్షర కూర్పరి డా.కోల్లోజు కనకాచార్యని, విశిష్ట అతిథులను, ద్రవ్యదాతలను, సభాపతిని గ్రంథ ప్రకాశకులు పి.చంద్ర ప్రకాశ రావు, గార్లపాటి గురుబ్రహ్మాచార్యులు ఘనంగా సత్కరించారు. గ్రంథ ప్రకాశకులను శ్రీ ఎట్టోజు లక్ష్మణాచార్య సత్కరించారు. సభాసమన్వయాన్ని సంచాలకులు కె. శివానంద గారు, పూజా కార్యక్రమం శ్రీ గన్నోజు విఠలాచార్య, వందన సమర్పణ కోశాధికారి శ్రీ వులుగిళ్ళ రంగాచార్య జయప్రదంగా నిర్వహించారు.

## ఆహారపు అలవాట్లపై అవగాహన పెంపొందించాలి

### సిఎంఈ సదస్సులో వక్తలు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: జీవన విధానంలో చోటు చేసుకున్న మార్పుల కారణంగా అనారోగ్యాల బారిన పడుతున్న ప్రజలను రక్షించేందుకు వైద్యులు ఆహారపు అలవాట్లపై ప్రతి ఒక్కరికి అవగాహన పెంపొందించాలని ఫిజీషియన్స్ అసోసియేషన్ ఫర్ న్యూట్రిషన్ (పిఏఎన్) సదస్సులో డాక్టర్లు సూచించారు. బంజారా హిల్స్ లోని ఓ హోటల్లో పాన్ ఆధ్వర్యంలో వైద్యులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాన్ మెడికల్ డైరెక్టర్ రెజీనా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బద్రీనాథ్ హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు ప్రత్యూష నేరెళ్ల, రాజేందర్, అమ్రిత, ప్రాప్తి లతో కలిసి మాట్లాడారు. ఆహార అలవాట్లు, కనీస శారీరక శ్రమ లేకపోవడంతో యుక్త వయసులోనే బిపి, షుగర్ లాంటి వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాలను తేడా లేకుండా ప్రతి ఒక్కరు తీవ్రమైన ఒత్తిడికి గురి కావడం, జంక్ ఫుడ్ సేవించడం, వ్యాయామం లేకపోవడం పెను ప్రమాదానికి దారితీస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో వ్యాధుల బారిన పడకముందే ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వివిధ సామాజిక మాధ్యమాలలో ఎలాంటి శాస్త్రీయ పరిశోధన జరపకుండా ఆహారపు అలవాట్లపై వీడియోలు చేస్తున్నడంతో తికమక కు గురవుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలోనే పూర్తిస్థాయి శాస్త్రీయ పరిశోధన జరిపి ఆహారపు అలవాట్లపై అంతర్జాతీయ స్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే ప్రాథమికంగా వైద్యులకు ప్రత్యేక శిక్షణ నిర్వహించామని తెలిపారు. సుమారు మూడు గంటల పాటు సాగిన ఈ కార్యక్రమంలో 150 మందికి పైగా వైద్యులు పాల్గొన్నారు.

## జనరల్ బాడి సమావేశం విజయవంతం

### గాంధీపురా గంగ పుత్ర సంఘం అధ్యక్షుడు పి. లక్ష్మణ్



చార్మినార్, మేజర్ న్యూస్: గాంధీపురా గంగ పుత్ర సంఘం జనరల్ బాడి సమావేశం విజయవంతంగా జరిగిందని ఆసంఘం అధ్యక్షుడు పి. లక్ష్మణ్, సంఘం ముఖ్య కార్యదర్శి బండారి కిషోర్ కుమార్. వైస్ ప్రెసిడెంట్ సి.కిరణ్ కుమార్. కోశాధికారి ఎం.ధనరాజ్, యూత్ ప్రెసిడెంట్ కె. కృష్ణమోహన్ తదితరులు ఓ ప్రకటనలో వెల్లడించారు. హైదరాబాద్ నగరంలోని గాంధీపురా గంగ పుత్ర సంఘ భవనంలో జరిగిన ఈ జనరల్ బాడీ సమావేశంలో సంఘ అభివృద్ధి, సంఘం విస్తరణ, తదితర అంశాను చర్చించినట్లు వారు వెల్లడించారు. ఈ సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరకి వారు ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తి, చైతన్యం మున్ముందు కూడా కొనసాగించాలని వారు కోరారు.

## ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకంను ప్రారంభించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కార్యక్రమాన్ని లాంఛనంగా ఆదివారం గోల్కొండ కోట ప్రాంగణంలో మహాలక్ష్మి పథకం కార్యక్రమాన్ని లాంఛనంగా కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ పాల్గొని ఆర్టీసి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్టీసి బస్సులోకి ఏమ్మెల్యే ఎక్కి మహిళా ప్రయాణికులకు జీరో టిక్కెట్టును అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ దండు అహల్యతోపాటు పార్టీ కార్పొరేటర్లు,పార్టీ నేతలు,ఆర్టీసి అధికారులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్న ఏడుగురు నిందితులను అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః హాష్ ఆయిల్‌ను అధిక ధరకు తెలిసిన వారికి అమ్ముతున్న ఓ ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేసి,వారివద్దనుంచి హాషిష్ ఆయిల్,చెరస్,వెహికల్,మొబైల్‌లను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. నికితా పంత్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....గోల్కొండ సెవెన్ టూంబ్స్‌కు చెందిన సయ్యద్ ముజఫర్ అలీ (26),టోలిచౌకి సబ్జా కాలనీకి చెందిన అబుబాకర్ బిన్ అబ్దుల్ అజీజ్ (23),టోలిచౌకి లిమ్రా హోటల్‌కు చెందిన మహ్మద్ ఖాసీం (35),సోమాజీగూడలోని యశోద ఆసుపత్రి సమీపంలో నివసించే సయ్యద్ ముర్తుజా అలీ హుస్సేన్(34),మణికొండకు చెందిన ముబాషీర్ ఖాన్ (28),మాదాపూర్‌లోని అయ్యప్ప సోసైటీ స్వాతి హైస్కూల్ ప్రాంతంలో నివసించే నితిన్ గౌడ్ (22),గుడిమల్కాపూర్ విశాల్ మార్ట్ ప్రాంతంలో నివసించే టి. పూనం కుమారి కౌర్ (27)లుకల్సి అక్రమంగా డబ్బులు సంపాదించేందుకు ఓ పథకాన్ని రచించారు. వీరితోపాటు టోలిచౌకిలోని అరుణ కాలనీకి చెందిన జీషన్ నవీద్,టోలిచౌకిలోని సమతా కాలనీకి చెందిన సయ్యద్ అన్వరుల్లా హుస్సేన్‌లు పరారీలో ఉన్నారు. వీరంతాయు కల్సి తక్కువ ధరకు హాష్ ఆయిల్,చెరాస్‌లను కొనుగోలుచేసి,వాటిని తమకు తెలిసిన అధిక ధరకు అమ్ముతూ విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు ఈనెల 9వ తేదిన తమ పోలీసులు వలపన్ని ఈ ముఠాలోగల



ఏడుగురుని అరెస్టుచేయగా, మరో ఇద్దరు పరారీలో ఉన్నారని,నిందితులనుంచి హాష్ ఆయిల్,చెరాస్,ఓ ద్విచక్రవాహనంతోపాటు మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని,విచారణ నిమిత్తం నిందితులను ఫిలింనగర్ పోలీసులకు అప్పగించడం జరిగిందని డి.సి.పి. నికితా పంత్ తెలిపారు. ఈ దాడి కేసులో వెస్ట్ జోన్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ ఖలీల్ పాష,ఎస్.ఐ.లు షేఖ్ కవిఉద్దీన్‌తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## జంట నగరంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ-మహాలక్ష్మి పథకానికి శ్రీకారంచుట్టిన గ్రేటర్ మేయర్- నగర ఎమ్మెల్యేలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సహాయం రూ.10లక్షలకు పెంచడం, మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసేందుకుగాను ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంను ఆదివారం హైదరాబాద్ జిల్లాలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సంబంధిత ఏమ్మెల్యేలు లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ మేయర్ విజయలక్ష్మి,డిప్యూటీ మేయర్ మోతే శోభ,ఆర్డీవోలతోపాటు మండల తహసిల్దార్లు,కార్పొరేటర్లు,డి.ఎం.హెచ్.ఓ. డా. వెంకటి,ఆసుపత్రి సూపరింటెండెంట్లు,డాక్టర్లు,ఆర్టీసి అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.









## కోలన్ నరసింహా రెడ్డి జన్మదిన వేడుకలు





నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా. కోలన్ (లీడర్) నరసింహా రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని కోలన్ నరసింహా రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని వేదపండితులు ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ★జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పార్టీ శ్రేణులు తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కోలన్ లీడర్ నరసింహారెడ్డి జన్మదిన సందర్భంగా తెలుగుదేశం ఐటీ ప్రొఫెషనల్, నిజాంపేట్ ప్రగతినగర్ టిడిపి కార్యకర్తలు, శేరిలింగంపల్లి తెలుగుదేశం పార్టీ అభిమానులు, కేపీహెచ్బీ, బాలాజీ కాలనీ అభిమానులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శేర్లింగంపల్లి అభిమానులు పాల్గొన్నారు.



## నేడు జిల్లా హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజా వాణి కార్యక్రమం ప్రారంభం

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః ప్రజా సమస్యల సత్వర పరిష్కారంకోసం ప్రతి సోమవారం లక్డికాపూల్‌లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఓ ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల కోడ్ కారణంగా ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమాన్ని తాత్కలికంగా వాయిదా వేయడం జరిగిందన్నారు. ఇకనుంచి ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటలనుంచి మధ్యాహ్నం 1.00 గంటలవరకు నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఓ ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ముగిసిపోవడంవల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని డిసెంబర్,11వ తేదిన అనగా సోమవారంనుంచి ప్రజా వాణి కార్యక్రమాన్ని ఇకనుంచి ప్రతి వారు సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## ఇండ్ల తాళాలను పగులగొట్టి చోరీకి పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసిన సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః సంతోష్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటి తాళాలను పగులగొట్టి చోరీకి పాల్పడిన ఓ నిందితుడిని సౌత్–ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టుచేసి,అతని వద్దనుంచి సుమారు 3,15,000ల విలువైన బంగారు అభరణాలు,రెండు ద్విచక్రవాహ నాలు, ఓ వివో ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. ఏ.వి.ఆర్. నర్సింహారావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. ...సంతోష్‌నగర్ మోయిన్‌బాగ్‌కు చెందిన ఫిర్దోష్ బేగం ఈనెల5వ తేదిన ఇంటికి తాళంవేసి, ఆసిఫ్‌నగర్‌లోని జీర్రా ప్రాంతంలో నివసిస్తున్న తన చెల్లెలి ఆరోగ్యం సరిగ్గా లేకపోవడంతో,ఆమెను చూసేందుకు ఇంటికి వెళ్ళింది. బాధితురాలు మరుసటి రోజు ఇంటికిరాగా, ఇంట్లోని బీరువాను నకిలీ తాళాలతో తెరిచి,బీరువాలోఉన్న నెక్లేస్,లాచా,గోల్డ్ చైన్,గోల్డ్ రింగ్,కొంత నగదు చోరికి గురికావడంతో, వెంటనే సంతోష్‌నగర్




పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసింది. ఫిర్యాదును స్వీకరించిన స్థానిక పోలీసులు కేసు నమోదుచేసుకున్నారు. ఈ కేసును సౌత్–ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసుల సహకారంతో చోరి జరిగిన స్థలాన్ని పూర్తిగా పరిశీలించి,సి.సి.కెమెరాల ఆధారంతో నిందితుడి ఆచూకిని తెలుసుకునేందుకు తమ ధర్యాప్తును వేగవంతం చేశారు. తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు సంతోష్‌నగర్ ప్రాంతంలో నవాబ్‌సాహబ్‌కుంటకు చెందిన హిల్ కాలనీకి చెందిన మహ్మద్ ఆరీఫ్ (37) రాత్రి చోరికి పాల్పడిన నిందితుడు అనుమానస్పదంగా తిరుగుతుండగా, తమ పోలీసులు నిఘావేసి పట్టుకుని, అతనివద్దనుంచి బంగారు అభరణాలు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకుని, విచారణ నిమిత్తం సంతోష్‌న గర్ పోలీసులకు అప్పగించినట్లు అదనపు డి.సి.పి. నర్సింహారావు తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ సైదాబాబు, ఎస్.ఐ.లు పి. సాయిరాం,సి. రాఘువేంద్రరెడ్డి, కానిస్టేబుళ్ళు నయీామ్ ఖాన్, ఆర్. విజయ్ రాజ్‌తోపాటు సంతోష్‌నగర్ పోలీసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేయూత పథకంలో భాగమైన రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే

నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేయూత పథకంలో భాగమైన రాజు ఆరోగ్య శ్రీ పరిమితి పెంపు కార్యక్రమన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పట్లోళ్ళ.సంజీవరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలందరికీ కార్పొరేట్ వైద్యం అందించేందుకు చేయూత పథకం కింద రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా సాయాన్ని 5 లక్షల రూపాయల పరిమితి నుండి రూ.10 లక్షలకు రూపాయలకు పెంచుతూ తెలంగాణ





రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందనీ ఆయన తెలిపారు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఎంపిక చేసిన అన్ని ఆస్పత్రిలలో వైద్యం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి ఎంపీపీ చాంది భాయ్ రామచందర్ చౌహన్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆనంద్ స్వరూప్ షట్కర్ ఉప ఫ్లోర్ లీడర్ దారం శంకర్ సెట్. కౌన్సిలర్ లు హనుమాన్లు వివేకానంద ఎంపీటీసీ విట్టల్ తాలూకా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శంకర్ ముదిరాజ్ మాజీ ఎంపీపీ అల్కారి సత్యనారాయణ మండలం పార్టీ అధ్యక్షులు తయార్ అలీ స్వప్న శంకరయ్య స్వామి సర్పంచ్ సిర్గాపూర్ ప్రభాకర్ రెడ్డి సర్పంచ్ సంజీవ్ పటేల్ అరిఫ్ రషీద్ మరియు హాస్పిటల్ అధికారులు డాక్టర్ లు సిబ్బంది కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గృహ కార్మికులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం




సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : మెద్వన్ కార్యాలయంలో అంతర్జాతీయ మానవ హక్కులు దినోత్సవం సందర్భంగా మెద్వన్ స్వచ్చంద సంస్థ ఆధర్యంలో మన్ ఫోర్ట్ సోషల్ ఇన్స్టిట్యూట్ వారి సహకారంతో స్థానిక మెద్వకార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది గృహకార్మికులతో సమావేశాని నిర్వహిన్చడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా లాయర్ విట్టల్ రెడ్డి గారు మరియు మెద్వన్ డెరెక్టర్ మధుసూదన్ రెడ్డి గారు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమం ఉదేశించి విటల్ రెడ్డి సర్ గారు మాట్లడుతూ మానవ మనుగడకు రాజాంగం కల్పించిన హక్కులు ఏంటో కిలకనని అన్నారు మానవ హక్కులని పరిరక్షించా కోరిన బజాత ప్రబుత్వాలతో పట్టు సమాజం పెన కూడా వుంది అన్నారు అనంతరామ్ మెద్వ్యాన్ డెరెక్టర్ హెచ్ మధుసూదన్ రెడ్డి గారు మల్లాడుతుంటాడు బూమెపేయి పుట్టిన ప్రతి మనిషికి స్వతంత్రంగా జీవించేందుకు కొని హక్కులు వుంటాయని జాతి,వర్ణ,లింగ,కుల,మాత,రాజకీయ,తాధీతర కరణలతో వివక్చ లేని జీవితం గడపాలని చేపరు ప్రవేత్ స్వమస్తాలు గృహలో పని చెంచుకునే కర్మేకులకు కనిసవేతన చట్టం ప్రకారం వేతనాలు చెలిసావల్సి వుండని హక్కులకు బంగం కలిగినపుడు కొట్టుల ద్వార న్యాయం పొందాలని ప్రతీఒక్కరు స్వేచ్ఛగా జీవించే హక్కును పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సి డబ్లూ సి మెంబర్ వెంకటేష్ గారు ట్టవుం లెవల్ లేడర్లు గృహ కర్మేకులు 111 సభ్యులు మెద్వన్ మెంబెర్స్ పాల్గొనడం జరిగింది

## గృహ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వము అన్ని విధాల ఆదుకోవాలి

సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్.. సంగారెడ్డి లోని మెద్వన్ కార్యాలయంలో గృహ కార్మికులకు చట్టాలపైనా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో మెద్వన్ సెక్రటరీ మధుసూదన్ రెడ్డి పాల్గొనడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ హక్కులు కాపాడు కోవాలి అంటే చుట్టాలపైనా అవాగహన ఉండాలి అందుకే ఈ కార్యక్రమని నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ప్రతి ఇంల్లో ప్రతి ఒకరు కస్టపడి చదివితే సులువుగా ఉగ్గోగాలు చేసుకోవడానికి ఉంటుంది గృహ కార్మికులకు తెలియ జేశారు అలాగే ఎవరు చేస్తున్న పని వారికీ గోపా ముక్యంగా ఇళ్లల్లో పని చేస్తున్న వారు చాల గొప్ప గృహ కార్మికులను యజమాని నమ్ముతాడు పనిలో పెట్టుకుంటారు మీరు అందరు నమ్మకంతో పని చేస్తారు అందుకే మీరు చేస్తున్న పని చాల గొప్ప




పని మీకు చాల సమస్యలు ఉంటాయి మీకు తెలియాలంటే చట్టము గురించి తెలుసుకోవాలి అని మీ పిల్లలను మంచిగా చదివించండి వాళ్లకి పేద పేద స్కూల్స్ లో చదివితేనే చదువు అని కాకుండా ప్రభుత్వబడులు ఉన్నాయ్ వాటికో చదివించండి అని జేశారు. గృహ కార్మికులు అందరికి చట్టాలపైన వగాహన రావాలని ఇలాంటి సమావేశాలని నిర్వహిస్తునము.సంగారెడ్డి మున్సిపాలిటీ పరిదిలో గృహకార్మికులకు యూనియన్ రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తెలిపారు , కొత్త ప్రభుత్వము ఏర్పాటు అయినందున గృహ కార్మికులను గుర్తించి వారికి అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మేద్వాన్ కోఆర్డినేటర్ స్వప్న,చైల్డ్లైన్ కోఆర్డినేటర్ ముహజీబ్,మేడావ్ సిబ్బంది, గృహ కార్మికులు రాధ (30 మంది సభ్యులు)పాల్గొనడం జరిగింది.

## రెండు రోజుల్లో రెండు గ్యారంటీ పథకాలు అమలు

- సోనియా గాంధీ జన్మదిన వేడుకలు
- కేక్ కట్ చేసి, స్వీట్లు పండ్లు పంపిణీ
- బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుల్లగూర్ల జైపాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:రెండు రోజుల్లో రెండు గ్యారంటీ పథకాలు అమలు తమ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసి చూపించదని బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుల్లగూర్ల జైపాల్ రెడ్డి అన్నారు.శనివారం సోనియా గాంధీ జన్మదినం పురస్కరించుకుని బొల్లారం లో గాంధీ విగ్రహం సర్కిల్ లో కేక్ కట్ చేసి, స్వీట్లు పండ్లు పంపిణీ చేసి టపాసులు కాల్చి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు.అనంతరం ఆర్టీసీ బస్సులో మహిళలకు ఫ్రీ పాసులు కల్పించారు.ఈ సందర్భంగా పుల్లగూర్ల జైపాల్ రెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి తీరుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖర్ రెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ రామ్ రెడ్డి పేట్ గ్రామ ఎంపిటిసి మన్నె కృష్ణ నూతన గృహప్రవేశా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపిన డిసిసి ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి పేట్ సర్పంచ్ భూమేష్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ బలరాం సాయిబాబా రామ్ రెడ్డి పేట్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# పంచ గిరీషుడు తరించేలా..!

- అంగరంగ పడిపూజ.!
- భక్తుపారవశంతో పొంగిపోయిన లక్డారం గ్రామస్తులు..!







పటాన్ చెరు రూరల్ మెజర్ న్యూస్ ; ఆదివారం నాడు అయ్యప్ప స్వామి భక్తి పాటలతో పటాన్ చెరు మండల పరిధి లక్డారం గ్రామం హోరెత్తిపోయింది.లక్డారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ కావలి మల్లేశం తన18వ మహా పడిపూజ ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమానికి మండల వ్యాప్తంగా అయ్యప్ప స్వాములే కాకుండా పక్క మండల స్వాములు పెద్ద ఎత్తున పాల్గొని భక్త పరవశంతో పొంగిపోయారు.గ్రామంలో స్వాములు అయ్యప్ప స్వామి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. డప్పు శ్రీనివాస్ భజన మండలి వారి ఉత్సాహభరితంగా భక్తి గానాలు ఆలపించారు. సుందరంగా నిర్మించిన అయ్యప్ప పడి భక్తులను ఎంతో గానో ఆకట్టుకుంది. పడి అనంతరం అయ్యప్ప స్వాములకు,గ్రామస్తులకు పాల్గొన్న భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో స్థానిక నాయకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులయ్యారు.ఈ సందర్భంగా గురు స్వామి కావలి మల్లేశం మాట్లాడుతూ లక్డారం గ్రామం సస్యశ్యామలంగా ఉండాలని మనస్ఫూర్తిగా అయ్యప్ప స్వామిని వేడుకున్నానని తెలిపారు.స్వాములంతా భక్తిశ్రద్ధలతో 41 రోజుల దీక్షను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించుకొని శబరిమలైలోని అయ్యప్ప స్వామిని దర్శించుకోవాలని కోరారు.తన 18వ మహా పడిపూజ కార్యక్రమానికి విచ్చేసిన అయ్యప్ప స్వాములకు, గ్రామస్తులకు, భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం

## – వట్టిపల్లిలో 50 పడకల ఆసుపత్రి

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర





అందోల్ మేజర్ న్యూస్ : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఆదివారం జోగిపేట ఆర్టీసీ బస్ స్టాండ్ ఆవరణలో మహాలక్ష్మి , రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాలను ప్రారంభించిన అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేండ్ల తర్వాత తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల హామీలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రెండు గ్యారెంటీ హామీలను అమలుకు శ్రీకారం చుట్టారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండు మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాలను ప్రారంభించి మాట నిలబెట్టుకున్నామన్నారు. 100 రోజుల్లో మిగతా నాలుగు హామీలను అమలులోకి తెస్తాం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గతంలో వైఎస్ఆర్ హయాంలో రాజు ఆరోగ్య శ్రీ పథకం ఏ విధంగా అమలు జరిగిందో అదే విధంగా ప్రస్తుతం ఐదు నుంచి పది లక్షల వరకు అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఆరోగ్యాలను కాపాడేందుకే ఈ పథకం తీసుకువచ్చింది అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను కృషి చేస్తానన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని మాట తప్పకుండా అమలు చేస్తానని ఆయన స్పష్టం చేశారు. త్వరలో 50 పడకల ఆసుపత్రి నియోజకవర్గానికి రాబోతుందన్నారు. అనంతరం మంత్రి దామోదర రాజనర్సింహను శాలువా, పూలమాలలు, పుష్పగుచ్చాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శరత్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ప్రభులత, సంగారెడ్డి డిపో మేనేజర్ ఉపేందర్, డి సి హెచ్ ఎస సంగారెడ్డి, మెప్మా పీడీ గీత, ఆర్డిఓ పాండు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఎంహెచ్వో గాయత్రీ దేవి, మహిళా నాయకురాలు త్రిష, జడ్పిటిసిలు రమేష్, అపర్ణ, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్లు ఎస్. సురేందర్ గౌడ్, ఆకుల చిట్టిబాబు, రేఖ ప్రవీణ్, డి. శంకర్, రంగ సురేష్, హరికృష్ణ గౌడ్, కే. నాగరాజు, దుర్గేష్, చందర్, కమిషనర్ తిరుపతి, ఎంఈఓ కృష్ణ, పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు ఏ.మానయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ పద్మనాభ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్, దిలీప్ జోషి, రమేష్, శేషారెడ్డి, మాజీ ఎంపిటిసి లు వెంకటేశం, రమేష్ గౌడ్, యూత్ నియోజకవర్గ, మండల అధ్యక్షులు మల్లేశం, ప్రవీణ్, నాయకులు, శ్రీనివాస్, రవి, శివ, మధు, రాజు, రాజశేఖర్, సంగమేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏమైంది ? పరువు పోగొట్టుకున్న కమ్యూనిస్టులు..!





పటాన్చెరు నియోజకవర్గ నుండి సి.పి.ఎం తరపున మల్లికార్జున్ బరిలో నిలిచారు.నియోజకవర్గంలో సుమారు 6 పారిశ్రామిక వాడలు ఉన్నాయి.అంతా కలిపి రమారమి 2 లక్షల మంది కార్మికులు ఉన్నారు.పలు సంఘాల పరంగా చూసినా కమ్యూనిస్టులు లక్ష మంది వరకు ఉంటారు.ఒక ఇంట్లో కార్మికుడు ఆయన భార్య ఇద్దరు తమ నాయకునికి ఓటు వేసినా సుమారు 20వేల ఆధిక్యంతో విజయం సాధించవచ్చు.కానీ ఈ నెల 30న జరిగిన ఎన్నికలను పరిశీలిస్తే మాత్రం ఆశ్చర్యానికి గురికాక తప్పదు.మొత్తం 23 రౌండ్లలో ఒకటి నుండి 23వ రౌండ్ వరకు వారి ఓట్ల గణాంకాలు పరిశీలిస్తే 1 రౌండ్ 27 ఓట్లు,2 రెండు 34 ఓట్లు,3 రౌండ్ 34 ఓట్లు,4 రౌండ్ 26 ఓట్లు,5 రౌండ్ 22 ఓట్లు,6 రోడ్డు 38 ఓట్లు,7 రౌండ్ 48 ఓట్లు,8 రౌండ్ ఓట్ల సమాచారం లేదు,9వ రౌండ్ 23 ఓట్లు,10 రౌండ్ 98 ఓట్లు, 11వ రౌండ్ 55 ఓట్లు,12వ రౌండ్ 42 ఓట్లు,13వ రౌండ్ 62 ఓట్లు,14 వ రౌండ్ 100 ఓట్లు,15 రౌండ్ 48 ఓట్లు, 16వ రౌండ్ 63 ఓట్లు,17వ రౌండ్ 56 ఓట్లు,18 వ రౌండ్ 69 ఓట్లు,19వ రౌండ్ 69 ఓట్లు,20 వ రౌండ్ 105 ఓట్లు,21 వ రౌండ్ 36 ఓట్లు,22వ రౌండ్ 44 ఓట్లు,23వ రౌండ్ 28 ఓట్లు,116 ఓట్లు మొత్తం 1237 కమ్యూనిస్టులకు 23 రౌండ్లలో వచ్చిన ఓట్లు.నియోజకవర్గంలో మొత్తం పోలైన ఓట్లు 2లక్షల78 వేల పైచిలుకు ఓట్లు ఇవి గణాంకాలు.మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న పరిశ్రమల్లో వీరి సంఘాలు బలమైనవి.మిగతా పరిశ్రమంలోని సంఘాల్లో సగానికి పైగా భాగస్వామ్యం కలిగి ఉన్నారు.ఇంత పటిష్టమైన కమ్యూనిస్టులు రాజ్యాధికారం సాధించడంలో ఘోరంగా విఫలమవుతున్నారు.వీరి గణాంకాలు పరిశీలిస్తే ఒకటి నుండి 23 రౌండ్లలో ఎక్కడా 120 ఓట్లు సాధించలేదంటే రాజ్యాధికారం పై వీరికి ఉన్న అనాసక్తి తేటతెల్లమవుతుంది.ప్రతి రౌండ్ కు సుమారు 12 వేల ఓట్లు ఉండగా తమ పార్టీ అభ్యర్థికి అతి తక్కువగా 1237 ఓట్లు రావడం విడ్డూరం.వీరి ఓట్ల శాతం 60 అనుకున్నా కనీసం తమ అభ్యర్థికి ధారావత్తు దక్కేలా చూడాలి.అలాంటిది నియోజకవర్గంలో 2 లక్షల78 వేల ఓట్లు పోలవ్వగా వీరికి వచ్చినవీ కేవలం 1240 ఓట్ల లోపే. మరి మిగతా ఓట్లు ఎవరికి వేశారో కమ్యూనిస్టులు ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**పరువు పోగొట్టుకున్న కమ్యూనిస్టులు..!**

పేరుకు జాతీయ పార్టీ..! సుదీర్ఘ అనుభవం..! సిద్ధాంతాలకు కట్టుబడే నాయకత్వం..!పైగా పార్టీ అభ్యర్థి మల్లికార్జున్ ను గెలిపించుకోవాలని సి.ఐ.టి.యు రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు ప్రచారం నిర్వహించారు.అయినా ఆ పార్టీ అభ్యర్థికి కేవలం 1200 పైతీలుకు ఓట్లు రావడం ఏంటి..? పరిశ్రమల్లో నీ సంఘాలు కార్మికులకు సేవలందించడంలో ముందుంటారు. కార్మికులకు ప్రమాదం జరిగినా,ఏదైనా ఆపద వచ్చినా కమ్యూనిస్టు నాయకత్వం కడుపులో పెట్టుకొని చూసుకుంటారు. సి.ఐ.టి.యు రాష్ట్ర అధ్యక్షుడు సుమారు నాలుగు దశాబ్దాలుగా కార్మికులతో మమేకమై అంచలంచలుగా ఎదుగుతూ కార్మిక లోకానికి ఏ కష్టం కాకుండా చూసుకుంటున్నారు.కానీ ఆయన ప్రచారం నిర్వహించినా,గేట్ సమావేశాలు పెట్టి తమ అభ్యర్థిని గెలిపించుకోవాలని తీర్మానాలు చేసినా అవి బుట్టదాకలే అని తేలిపోయాయి..! రాజ్యాధికారం సాధించి తమ సత్తా ఏమిటో నిరూపించుకోవాలనీ ప్రజాక్షేత్రంలో కీ వస్తున్న కార్మిక నాయకులకు కార్మికులు తమ ఓటుతో ఇస్తున్న శాతంలో ప్రజాక్షేత్రంలో కమ్యూనిస్టులు పరువు పోగొట్టుకుంటున్నారు.తమ అభ్యర్థిని గెలిపించుకోవాలని ఇచ్చే ప్రసంగాలు,సందేశాలు కార్మికుల్లో కొంచమైనా ఆలోచన ధోరణి కలిగించకపోవడం సమాధానం లేని ప్రశ్నగా మిగిలిపోతుంది.ఇతర పార్టీలతో పొత్తు ఖరారు చేసుకుని చివరకు చర్చోప చర్చల తరువాత తమ అభ్యర్థిని ప్రకటింపజేసుకొని అవమానకర స్థాయిలో ఓట్లు సాధించి నలుగురిలో నవ్వుల పాలవుతున్నారు.

# ప్రజల వెంటే కాంగ్రెస్ సర్కార్...



మొదటిపేజీ తరువాయి...

శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న 5 లక్షల రూపాయల పరిమితి నుండి 10 లక్షల రూపాయలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, మహాలక్ష్మి పేరిట మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.జహీరాబాద్ నియోజకవర్గ స్థాయిలో జహీరాబాద్ బస్టాండ్ ఆవరణలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పెంపు, మహాలక్ష్మి పథకాలను జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు,మహిళలు పాల్గొన్నారు.నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ రాజీవ్ చౌక్ వద్ద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం (మహాలక్ష్మి) కార్యక్రమాన్ని , నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రి ఆవరణలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు కార్యక్రమాన్ని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.సంగారెడ్డి నియోజకవర్గంలో సంగారెడ్డి కొత్త బస్టాండ్ ఆవరణలో డిప్యూటీ రీజినల్ మేనేజర్, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, నిర్మలా జయప్రకాష్ రెడ్డి,ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రారంభించారు.

# సీపీఐ కేరళ రాష్ట్ర కార్యదర్శి కణం రాజేంద్రన్ మృతి పట్ల సిపిఐ సంతాపం

కాప్రా, మేజర్‌న్యూస్ : సిపిఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు మరియు కేరళ రాష్ట్ర పార్టీ కార్యదర్శి కామ్రేడ్ కణం రాజేందన్ కొచ్చిన్‌లో తీవ్రమైన గుండెపోటుతో అకాల మరణం చెందారు. ఈ సందర్భంగా సీపీఐ కాప్రా సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో రాజేందన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఎస్. బోస్ మాట్లాడుతూ కణం రాజేందన్ 1950, నవంబరు 10న కొట్టాయం జిల్లా కొట్టిక్కల్లో జన్మించారు. ఏఐవైఎఫ్ నేతగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఆయన,1969లో 19 ఏళ్ల వయస్సులో ఏఐవైఎఫ్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. రెండేళ్ల తర్వాత సీపీఐ సభ్యత్వం పొందారు. ఈయన రెండుసార్లు కొట్టాయం జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. 1982, 1987లో వజూర్ నుంచి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. కేరళ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్కు రాష్ట్ర కార్యదర్శిగా, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన



కార్యదర్శిగా, కేఈడబ్ల్యూఎఫ్ అధ్యక్షుడిగా, ఏఐటీయూసీ జాతీయ ఉపాధ్యక్షుడిగా పనిచేశారని అన్నారు. రాజేందన్ చాలా ఆదర్శవంతమైన కమ్యూనిస్టు నాయకులన్నారు. కేరళలో వామపక్ష ప్రభుత్వ ఏర్పాటులో కీలకమైన పాత్ర పోషించారని. వారి అకాల మరణం వామపక్ష ఉద్యమానికి తీరనిలోటని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి,సీపీఐ కాప్రా కార్యదర్శి లక్ష్మీ నారాయణ, సహదేవ్, జోషి,తదితరులు పాల్గొన్నారు.

# బృందావన్ మీడోస్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షుడుగా పి. శశికాంత్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బృందావన్ మీడోస్ కాలనీ నూతన కమిటి ఎన్నిక జరిగింది. కాలనీ నూతన అధ్యక్షులు పి. శశికాంత్, ఉపాధ్యక్షులుగా టి. లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎన్. జగన్‌మోహన్‌చారి, జాయింట్ సెక్రటరీగా ఎం. రాజు, కోశాధికారిగా వి. వేణు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా డి. శివయ్య, గోపాలక్రిష్ణ, కె. ప్రభాకర్, ఎస్.వి. రమణ, ఎస్. సురేష్, యం. రఘుమారెడ్డి, జి. రాఘవేంద్రలు ఎన్నికచ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పి. శశికాంత్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో కాలనీ వాసులు తమను నూతన కమిటి సభ్యులుగా ఎన్నుకున్నందుకు కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ప్రజా ప్రతినిదులు, అధికారుల సహకారంతో కాలనీకి కావాల్సిన మౌళిక సదుపాయలు కల్పించే విధంగా ముందుకు సాగుతామని తెలిపారు.

# మూసాపేటలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ డివిజన్లో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ మొన్న జరిగిన ఎన్నికల్లో మూసాపేట డివిజన్లో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్, డివిజన్ అద్యక్షులు అంబటి శ్రీనివాస్ అధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు స్థానిక ప్రజలందరూ ఏకతాటిపై బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించారని అన్నారు. డివిజన్లో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సతీష్ గౌడ్ , నరసింహ యాదవ్, ముందడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ బాబురావు, గౌసుద్దిన్, డివిజన్ అద్యక్షులు అంబటి శ్రీనివాస్ , ప్రభాకర్ గౌడ్, జిల్లా గోపాల్, తూము కొండల్ తదితరులు పాల్గొన్నారు.



కూకట్ పల్లి కౌండిన్య (గౌడ) సేవా సమితి నిర్వహించిన కార్తీక వనభోజన మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పి.గాంధీ, సుబ్బారావు, పి.మురళి కృష్ణ మోహన్, వి.వెంకటేశ్వరరావు, పి.విష్ణు మూర్తి, సుధాకర్ గౌడ్, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లిలో ఘనంగా అయ్యప్ప పడి పూజ



కాప్రా, మేజర్‌న్యూస్ : చర్లపల్లి రామాలయంలో అయ్యప్ప సేవా సమితి గురుస్వామి రుద్రగోని వెంకటేష్ గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో కేశవ్ గురుస్వామి 32వ మండల మహ పడి పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు ఈసీనగర్ విజయ గణపతి దేవాలయం నుండి రామాలయం వరకు కర్పూర హారతితో ఊరేగింపు అనంతరం అభిషేకం, పడి హారతి కార్యక్రమం నిర్వహించారు.కడియాల జనార్ధన్ అన్న దానం చేశారు.ఈ కార్యక్రమంలో స్వాములు డి నాథం, కె సురేశ్, ఎంనర్సింహచారి, బాబుగౌడ్,లక్ష్మణ్, రాంకోటి,నందు, నాయకులు రుద్రగోని రాంచందర్ గౌడ్,నాథం గౌడ్, రమేష్ బీరప్ప,గణేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్‌న్యూస్ : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి క్యాంప్ ఆఫీసులో చక్రి పురం కాలనీ వాసులు మర్యాదపూర్వక కలిసి సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చక్రిపురం కాలనీ అధ్యక్షుడు మొగిలి రాఘవరెడ్డి.పద్రాన కార్యదర్శి కట్కూరి బుచ్చిరెడ్డి.ఉపాధ్యక్షులు డిఎం కొండారెడ్డి.ఎస్ అశోక్.కోశాధికారి అర్జున్ వరాల.సంయుక్త కార్యదర్శి జగన్ మోహన్ రెడ్డి.జి మురళి.మాన్సింగ్ బ్రహ్మం వెంకటేష్ గుప్తా వెంకట్ రెడ్డి.నజీర్ . వెంకటేష్.తదితరులు పాల్గొన్నారు..



మహిళలకు ఉన్న విలువను, అనేక సమస్యలను సహృదయంతో అర్థం చేసుకొని మహిళా శక్తికి ప్రతిరూపంగా ఉన్న సీతక్కని స్త్రీ శిశు శాఖా మంత్రిగా నియమించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మహిళల పట్ల ఉన్న ప్రేమ అభిమానం బాధ్యతలకు నిలువెత్తు నిదర్శనం. ముఖ్యంగా తొలి సంతకం ఒక దివ్యంగా మహిళ రజినికి ఉద్యోగం ఇవ్వడం వల్ల యావత్ దివ్యంగులకు, నిరుద్యోగులకు ఒక భరోసా కలిగింది. ముఖ్యంగా దివ్యంగా మహిళలకు, చక్రాల కుర్చీకి పరిమితమైన వారికి ప్రత్యేక అవసరాలు, ఇబ్బందులు ఉంటాయి. ఈ శాఖా కార్పొరేషన్ దివ్యంగా మహిళకు కేటాయిస్తే న్యాయం జరుగుతుంది. 2016 చట్టం ప్రకారం ప్రభుత్వంలో ఉన్న ప్రతి కార్పొరేషన్ లో ఒక నామినేటెడ్ అవకాశం కల్పించాలి. దివ్యంగుల శాఖను స్వతంత్రంగా బలోపేతం చేయాలి. దివ్యంగులు తమ పాలనలో తలెత్తుకొని ఆత్మ విశ్వాసంతో బ్రతకాలి. డా.పద్మావతి ఒక కళాకారిణిగా, మహిళగా, సమాజ సేవకురాలుగా మూడు సార్లు రాష్టపత్రి పురస్కారాలు అందుకున్నాను. కళా రంగంలో డాక్టరేట్ పొందారు పద్మా వతి కానీ తన శ్రమకు తగిన స్థానం దక్కలేదు. అయినా ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ రాకతో కొత్త ఆశలు చిగు రించాయని పద్మావతి పేర్కొన్నారు **/ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# కార్పోరేటర్ మొద్దులచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన బృందావన్ మీడోస్ కాలనీ కమిటీ సభ్యులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బృందావన్ మీడోస్ కాలనీ నూతన సంక్షేమ సంఘం సభ్యులు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను కార్పోరేటర్‌కు వివరించ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. స్పందించిన కార్పోరేటర్ అతి త్వరలోనే ప్రతి సమస్యను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాలనీ నూతన అధ్యక్షులు శశికాంత్, ఉపాధ్యక్షులు లింగారెడ్డి, జనరల్ సెక్రటరీ జగన్మోహన్‌చారి, జాయింట్ సెక్రటరీ రాజు, ట్రెజరర్ వేణు, సభ్యులు శివ, గోపాలక్రిష్ణ, ప్రభాకర్, రమణ, సురేష్, రఘుమారెడ్డి, రాఘవేందర్ తదితరులు ఉన్నారు.



సూర్య



# శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

## ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు తెలిపిన సగర సంఘ సభ్యులు









కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో ముచ్చటగా మూడో సారి ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని నివాసంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగరావు ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట సగర సంగం సభ్యులు ఎమ్మెల్యే గాంధీని మర్యాదపూర్వకంగా కలిసి శాలత సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడు తూ నా మీద విశ్వాసం ఉంచి ముచ్చటగా మూడో సారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో నన్ను గెలిపించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల ందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. శేరిలిం గంపల్లి ప్రజానీకానికి ఎల్లవేళల ఋణపడి ఉంటనాని అన్నారు. నన్ను వెన్నంటి నడిపించిన కేసీఆర్, కేటీఆర్ కి, కార్పొరేటర్లకు, ప్రజాప్ర తినిధులకు, నాయకులకు, ఉద్యమ కా రులకు, కార్యకర్తలకు అభిమా నులకు, కాలనీ అసోసియేషన్ సభ్యులు అందరికీ నా పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను గాంధీ తెలియ చేసారు. మరింత భాధ్యతగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు , వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు సంజీవ రెడ్డి, సగర మహిళ సంఘం జగద్గిరిగుట్ట అధ్యక్షులు తిరుపతమ్మ సగర ప్రధాన కార్యదర్శి శాంత సుమ సగర మంజుల సగర వారితోపాటు దయాసాగర్, అస్కాని శ్రీనివాస్ సాగర్ , రాములు సాగర్, రామ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు. **కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో..** శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని వారి నివాసంలో ఆల్విన్ కాలనీ డివిజన్ గౌరవ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శుభోదయ కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే గాంధీని ఆదివారం మర్యాదపూ ర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

**కార్పొరేటర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ..** శేరిలింగంపల్లి నియోజకవర్గం మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని వారి నివాసంలో హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఆధ్వర్యంలో మిత్ర హిల్స్ , అల్లపూర్ సొసైటీ, జానకిరాం టవర్స్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు ఆదివారం గాంధీని కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైఫల్యాలను సవరించుకోవడం ద్వారానే గెలుపు సాధ్యం : రమాదేవి కులకర్ణి

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో 'కణిక'సాహిత్య సామాజిక సేవ విద్యారంగ వేదిక ఆధ్వర్యంలో కవయిత్రి రమాదేవి కులకర్ణి రచించిన దీర్ఘకవిత 'చెత్తబండి' కవిత్వం ఆవిష్కరణ సభ రవీంద్రభారతిలో జరిగింది. కణిక-సంస్థ సభ్యుల ఆత్మీయ కలయిక జరిగింది.సుమారు 100మంది సాహితీకారులు ఈ కార్యక్రమలో పాల్గొని సందడి చేసారు.రమాదేవి కులక ర్ణిని అభినందించారు. డా.ఏనుగు నరసింహారెడ్డి(ప్రముఖ కవి),డా.నాళేశ్వరం శంకరం(తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు),'సాహితీబాదుషా' నేటినిజం సంపాదకులు బైసాదేవదాసు, ఐనంపూడి శ్రీలక్ష్మి(అక్షరయాన్-వ్యవస్థాపకురాలు), శ్రీసుధాకొలచన (కవిత్వసమీక్షకురాలు)-అతిథులుగా పాల్గొన్నారు. సారంప్రవీణ్కుమార్, పి.సత్యనీలిమ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. కరనోకాలంలో బాధితులకు సహాయం అందించడం, రక్తదానం చేయడం, పేద పిల్లలకు పుస్తకాలను పంపిణీ చేయడం,ఆర్థిక సహాయం అందించడం, మందులు ఇవ్వడం తదితర కార్యక్రమాలను కణిక సంస్థ నిర్వహించందని సేవా కార్యక్రమాల్లో సంస్థ



ముందుందని రమాదేవి కులకర్ణి పేర్కొన్నారు. కరోనాలో కరోనాతో మృత్యువు అంచులదాకా పోయివచ్చినట్లు ఆమె తెలిపారు. లైఫ్ పండుగ చేసుకోవాలని ఆమె అన్నారు.వైఫల్యాలను సవరించుకుని గెలుపు బాట పట్టాలని ఆమె అన్నారు. మనిషికి పైసలు కాదు గుండెలో పైసలు ఉండాలని ఆమె అన్నారు. అక్షరమే పరమాత్ముడు అని పేర్కొన్నారు. అక్షరమే తనజీవితాన్ని మార్చిందన్నారు.

# బాలల్లో భాషాభిమానం, నైతిక విలువల పట్ల అనురక్తి అత్యంత ప్రధానం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఉత్తమ సమాజ నిర్మాణానికి బాలల్లో భాషాభిమానం ,నైతిక విలువల పట్ల అనురక్తి అత్యంత ప్రధానమని, అందుకు మనం శ్రద్ధాసక్తులతో కృషి సాగించాలని శాంతా వసంతా ట్రస్టు అధ్యక్షులు పద్మభూషణ్ డాక్టర్ కే ఐ వరప్రసాద్ రెడ్డి అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో వరప్రసాద్ రెడ్డి మాతృమూర్తి శాంతమ్మ స్మృత్యర్థం వెలువరించిన పిల్లల పాటల పరిమళం, విజ్ఞానం వికాసం గ్రంథాల ఆవిష్కరణ ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాలల లో రచనాపరమైన ప్రావీణ్యం కల్పించేందుకు తెలంగాణ సారస్వత పరిషత్తు చేస్తున్న కృషిని అభినందిస్తున్నానని, ముందు ముందు తమ సంస్థ తరఫున సౌజన్యాన్ని అందిస్తామని తెలిపారు. పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ బాలలు, యువతలో ఉత్తమ అభిరుచిని కల్పించేందుకు పరిషత్తు కొంతకాలంగా పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. బాల సాహిత్య సమ్మేళనం, యువ రచయితల సమ్మేళనం, బాలల కోసం ప్రత్యేక గ్రంథాల ప్రచురణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు. బాల సాహిత్యంలో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత చొక్కాపు వెంకటరమణ పిల్లల పాటల పరిమళం గ్రంథానికి, విజ్ఞానం వికాసం గ్రంథానికి ప్రముఖ రచయిత్రి శాంతి ప్రబోధ సంపాదకత్వం వహించారు. ఈ సందర్భంగా వారిని పరిషత్తు తరఫున సత్కరించారు. ఈ పుస్తకాలకు వ్యాసాలు అందించిన రచయితలను, చిత్రకారులను కూడా ఈ సందర్భంగా సత్కరించారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగతో పన్యాసం చేశారు. ప్రముఖ పత్రికా రచయిత చీకోలు సుందరయ్య 123 ఉత్తమ గ్రంథాలపై రాసిన వ్యాసాలతో కూడిన చదివి చూద్దాం పుస్తకాన్ని డాక్టర్ కే ఐ వరప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ప్రముఖ బాలసాహితీవేత్త గరిపెల్లి అశోక్, పరిషత్ కోశాధికారి మంత్రి రామారావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కార్తీక మాస నృత్య మహోత్సవం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః డాక్టర్ పద్మిని నాగులపల్లి (తెలుగు ఫిల్మ్ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎగ్జిక్యూటివ్ మెంబర్)ను విజయమాధవి సేవా సాంస్కృతిక అకాడమీ సంస్థ ఘనంగా సత్కరించింది. కార్తీక మాసనృత్య మహోత్సవాన్ని బిర్లాసైన్స్ సెంటర్ భాస్కర ఆడిటోరియంలో నిర్వహించారు. కార్యక్రమంలో అకాడమీ అధ్యక్షురాలు నృత్యగురువు విజయమాధవి , విధిసాయిజ,డా.పి.ప్రసన్నరాణి, స్నేహారామచందర్, అనుప్రసాద్ తేజావత్ రాందాసులు అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు నృత్యగురువులను సత్కరించారు. బాలల సంప్రదాయ నృత్యాలు అలరించాయి. బాలలకు అవార్డులను ప్రదానం చేసి సత్కరించారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవ వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లిలో ఆదివారం శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ 13వ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హన్మంత్ రెడ్డిని ఆలయ కామిటి సభ్యులు సత్కరించడం జరిగింది.

# దేవరుప్పుల కుమార్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు



అంబర్పేట్ సీనియర్ సిటిజెన్స్ గ్రూప్ ఆధ్వర్యంలో కుమార్ పుట్టినరోజును ఆయన స్వగృహంలో స్నేహితులందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులందరు శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కుమార్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. తన పుట్టినరోజు మిత్రులందరి మధ్య జరిగినందుకు దేవరుప్పల కుమార్ ఆనందం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమనికి దేవరుప్పుల ఆంజనేయులు, పద్మ పాండురంగం, దేవరుప్పుల విజయ్ కుమార్, నక్క రమేష్, , మల్లేష్ గౌడ్, హంశరం వెంకటేశ్వర్లు ,పోలీసు సత్తయ్య , దేవరుప్పుల బాలకృష్ణ, తండు అంజయ్య గౌడ్ ఆర్టీసీ రాములు , మిత్రబృందం పాల్గొన్నారు.
**(హైదరాబాద్ మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి)**



# మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



పటాన్ చెరు మేజర్ న్యూస్ : మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకాన్ని ఆదివారం పట్టణంలో స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మంచి చేసే పథకాలను, కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వాలు మారినంత మాత్రాన అధికారి కార్యక్రమాల సమాచారాన్ని స్థానిక ప్రజాప్రతినిధులకు ఇవ్వడంలో జాప్యం ఉండకూడదని సూచించారు.




మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మూలంగా ఆటో రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కునే పరిస్థితులు ఉత్పన్నమవుతాయని, ప్రభుత్వం ఈ దిశగా ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, ఆసుపత్రి ముఖ్య అధికారి వసుంధర, ఎంపీపీలు సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పిటిసిలు సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, మున్సిపల్ చైర్మన్లు తుమ్మల పాండురంగారెడ్డి, రోజా బాల్రెడ్డి, లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్లు నరసింహా గౌడ్, రాములు గౌడ్, కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ లో రసాభాసగా మారిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభం కార్యక్రమం

- టీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య వాగ్వివాదం
- జిల్లా అడిషనల్ కలెక్టర్ ను నిలదీసిన ఎమ్మెల్యే సునీతా రెడ్డి
- ప్రోటోకాల్ పై వివాదం



నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్ : నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభ కార్యక్రమం రసాభాసగా మారింది. ప్రోటోకాల్ పాటించడం లేదని బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య వాగ్వివాదం చెలరేగింది. ప్రభుత్వ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డిని ఆహ్వానించకపోవడం పట్ల బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా రెడ్డి మాట్లాడుతూ ఎందుకు ప్రోటో కాల్ పాటించడం లేదని అడిషనల్ కలెక్టర్ ను ఎమ్మెల్యే సునీతా రెడ్డి నిలదీశారు. నర్సాపూర్ లో ప్రోటో కాల్ అంశంపై కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుని గొడవకు దారి తీసింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారు అని రాజ్యాంగానికి లోబడి ప్రతి పౌరుడు ప్రోటోకాల్ అనుసరించాలని ప్రభుత్వ పథకాలు అందరికీ అందుబాటులో ఉండాలని ప్రజల కోసం ప్రవేశపెట్టే పథకంలో ప్రోటోకాల్ పాటించకపోవడం బిఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రోటోకాల్ పాటించకుండా స్థానిక ఎమ్మెల్యే సునీతా రెడ్డిని ఆహ్వానించకపోవడంపై బిఆర్ఎస్ నాయకులు ధ్వజమెత్తారు నర్సాపూర్ స్థానిక ఆసుపత్రిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి హాజరుకాగా కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులు అధికారుల సమక్షంలో జరగవలసిన ప్రోగ్రాంకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలా వస్తారని అన్నారు. దీంతో కాంగ్రెస్ నాయకులు ప్రోటోకాల్ పాటించడం లేదంటూ ఆమె మండిపడ్డారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డిలు మాట్లాడుతూ అధికారులు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభం కార్యక్రమానికి ఆహ్వానించడం మేరకు వచ్చామని వారు అన్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే సునీతా రెడ్డి ఆగ్రహనీ తో వెళ్లి పోయారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ రమేష్ జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి విషయాన్ని చెప్పి ప్రోటోకాల్ ప్రకారం కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఈ దశలో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అధికారులు ప్రారంభానికి రావాల్సిందిగా కోరారు కాంగ్రెస్ నాయకులు పాల్గొనగా ఎమ్మెల్యే సునీతా రెడ్డి వచ్చి వారిని చూసి రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని ఆస్పత్రి ముందు ప్రభుత్వ ఆసుపత్రి బయట ఈ ఆరోగ్య శ్రీ పథకాన్ని అధికారుల సమక్షంలో ప్రారంభించడం జరిగింది.

## నేడు యధావిధిగా ప్రజావాణి

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని నేటి నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల -2023 నిర్వహణ నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం శాసనసభ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున రేపటి సోమవారం నుండి యధావిధిగా ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటల నుండి ప్రజావాణి కార్యక్రమం తిరిగి నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమ వినతులను అధికారులకు అందజేసి పరిష్కారం పొందవలసినదిగా జిల్లా కలెక్టర్ సూచించారు.

# నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభించిన రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం

## : ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం నిరుపేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ రమేష్, డిఎంహెచ్ఓ చందులాల్ నాయక్, ఆర్డీవో శ్రీనివాసులు , తాసిల్దార్ కమలాద్రి, మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్, ఆసుపత్రి సూపర్డెంట్ వైద్యుల సమక్షంలో ఎమ్మెల్యే సునీతా రెడ్డి ప్రారంభించారు. ఆరోగ్యశ్రీ పథకం పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదలను ఆదుకుందన్నారు. ఈ ప్రభుత్వంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద 5 లక్షల నుండి 10 లక్షల వరకు పథకాన్ని పెంచడం జరిగిందని తెలిపారు. ఏ ప్రభుత్వం పథకాలు చేపట్టిన పేదలకు సంబంధించిన సంక్షేమ పథకాలకు తన పూర్తి సహకారం ఉంటుందన్నారు. పేదలకు సేవ చేసే లక్ష్యంగా ముందుకెళ్తానన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులలో కూడా ఈ ఆరోగ్య శ్రీ పథకం ఎటువంటి ఆటంకాలు జరగకుండా సజావుగా సాగేందుకు కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జెడ్పిటిసి బాబ్యానాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమద్దీన్, కౌన్సిలర్ రాంచందర్, సరిత ఆంజనేయులు గౌడ్, యాదగిరి, నాయకులు, సత్యం గౌడ్, పంబల భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలో పనిచేస్తున్న వ్యక్తి ఆత్మహత్య

మనోహరాబాద్ మేజర్ న్యూస్ ; మనోహరాబాద్ మండలం కాలకల్ గ్రామంలో దుష్మంట కుమార్ జీన బ/నీ ఉమాకాంత్ జీనా ఒడిస్సా గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అద్దె ఇంట్లో కిరాయి ఉంటున్న ఇంట్లోనే ఆత్మహత్య చేసుకున్నాడు. అతను వివిస్టీ పరిశ్రమలో రెండు సంవత్సరాలుగా నిధులు నిర్వహిస్తున్నాడని ఎస్ఐ కరుణాకర్ రెడ్డి తెలిపారు.



# అయ్యప్ప మహా పడిపూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



మనోహరాబాద్ మేజర్ న్యూస్ ; మనోహరాబాద్ మండలం కాలకల్ గ్రామంలో బంగారమ్మ తల్లి ఆలయంలో ఈరోజు జరిగిన మహా పడిపూజలు పాల్గొన్న ఈటెల రాజేందర్. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలకల్ గ్రామ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, మల్లేష్, శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.